:: “ శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం ” ::

:: రచన :- శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – 18.09.2021 ::

:: గానం :- శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ::

**01.** పల్లవి :
మతంగ పర్వతమాడ మాల్యవంతము నీడ ।
అతిశయిల్లిన పెద్ద హనుమంతుఁడితఁడా ॥ ॥ మతంగ ॥

**02.** చరణం :
ఈతఁడా రామునిబంటు ఈతఁడా వాయుసుతుఁడు ।
ఆతతబలాఢ్యుఁడందు రాతఁడీతఁడా ।
సీతను వెదకి వచ్చి చెప్పిన యాతఁడితఁడా ।
ఘాతల లంకలోని రాక్షసవైరి ఈతఁడా ॥ ॥ మతంగ ॥

**03.** చరణం :
అంజనాసుతుఁ డితఁడా అక్షమర్దనుఁ డితఁడా ।
సంజీవని కొండ దెచ్చె సారె నితఁడా ।
భంజించెఁ కాలనేమిని పంతమున నితఁడా ।
రంజిత ప్రతాప కపిరాజ సఖుఁ డితఁడా ॥ ॥ మతంగ ॥

**04.** చరణం :
చిరజీవి ఈతఁడా జితేంద్రియుఁ డితఁడా ।
సురల కుపకారపు చుట్ట మీతఁడా ।
నిరతి శ్రీ వేంకటాద్రిని విజనగరములో- ।
అరిది వరములిచ్చీ నందరికి నితఁడా ॥ ॥ మతంగ ॥

\- \- \-